**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.16-01-2017.**

# <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ION Digital Zone (IDZ), M/s Vijayadurga Computers, NGOs colony, opp Kandrika నందు ది. 17.01.2017 నుండి 19.01.2017 వరకు 3 రోజుల పాటు ఉదయం 07.30 గంటల నుండి సాయంత్రం 15.00 గంటల వరకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు వారి ఆద్వర్యంలో ఆన్‌లైన్ పరీక్షలు జరుగనున్నాయి.

ఈ పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అంవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.యస్. గారు కమీషనరేట్ పరిధిలో పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద **<u>ది.17.01.2017 నుండి ది.19.01.2017 వరకు '144(2) సి.ఆర్.పి.సి.సెక్షన్'</u>** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

" 144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు మరియు కర్రలు లేదా ఎటువంటి అయుధాలు, రాళ్ళు పట్టుకుని తిరుగరాదు.

--xx--